# భావకవిత్వయుగంలో కవయిత్రులు

- కోడూరి దుర్గా నాగరాజు

విశ్వశ్రేయః కావ్యం తదదోషే పరిష్కృతేన వాగర్థౌ
సాహాగ్యా రసవృత్తిః సాధ్యోపి యథాతథం కవిభిః

లోకానికి హితాన్ని కూర్చేది సాహిత్యం కాబట్టి కావ్యం విశ్వశ్రేయాన్ని ఆకాంక్షించాలని ఉద్ఘాటించాడు ఆంధ్రుల ఆదికవి నన్నయ.

కావ్యం యశసేర్థకృతే వ్యవహారవిదే
శివేతర క్షతయే - అని మమ్మటుడు కావ్య ప్రయోజనాన్ని తన కావ్య ప్రకాశికలో స్పష్టం చేశాడు.

"ఆత్మ వేదనను శబ్దాల్లో అనుబంధించడం కవిత్వం" అన్నారు డా.దాశరథి. విశ్వ రహస్యాలను ఆవిష్కరించ గలిగిన కవిత్వాన్ని "పోయిట్రీ ఈజ్ ది క్రిటిసిజం ఆఫ్ లైఫ్" అని నిర్వచించాడు మేథ్యూ ఆర్నాల్డ్.

"చీకటి దుప్పటి కప్పుకొని గురక పెట్టే లోకం
కనులు విప్పేవాడు రవి.
జడత ఆవరించిన జనం మనసుల పొరలను విదిలించి
చైతన్యం వింపేవాడు కవి - అంటూ కవి కర్తవ్యాన్ని నిర్దేశించారు డా.సి.నారాయణ రెడ్డి గారు.

అందమైన అబద్ధాలుగా శ్రీశ్రీ నిర్వచించిన పూర్వ సాహిత్యంలోని శబ్దాడంబరాలను, నిత్య జీవితాలకు ఏ విధంగానూ ఉపయోగ పడని పురాణ గాథలనూ, అలంకారాల పటాటోపాన్ని తోసిరాజని సాహిత్యాన్ని సాంఘిక ప్రయోజనాలకు అనుసంధించి నూతన సాహిత్యాన్ని సృష్టించి ఆంధ్ర సాహిత్యాన్ని క్రొత్త పుంతలు తొక్కించిన వైతాళికులు గురజాడ అప్పారావు గారు.

గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకొని తీరైన మాటల
కొత్తపాతల మేలు కలయిక
క్రొమ్మెరుంగులు జిమ్మగా- అని వాగ్దానం చేసిన ముత్యాల సరాల కూర్పుతో ఆధునిక కవిత్వం ఆరంభమైంది.

"లోక మందలి మంచిచెడ్డలు లోకంతిరుగుదురా" అన్న సందేహాన్ని కలిగినా ఆధునిక కవిత్వాన్ని సృష్టించే యత్నంలో ముందుకే సాగారు అప్పారావు గారు.

దించు లంగరు దీర్ఘయుద్ధం
ధర్మ పక్షము ముల్లు మూసెను
సరుల పీసుగ పెంట దోకల
నాటి వెలయును శాంతి వృక్షం - అంటూ అంతర్జాతీయ స్థాయిలోనే అత్యావశ్యకమైన శాంతి ప్రాముఖ్యతను విశాల దృక్పథంతో చాటారు.

ఇరవయ్యో శతాబ్ది ప్రారంభంలో రాజ్యమేలిన కవిత్వం భావ కవిత్వం. నిత్యనూతన మార్గాన్వేషణం, స్వేచ్ఛ ప్రవృత్తి, సంప్రదాయ నియమోల్లంఘన, ఆత్మాశ్రయత ప్రధాన లక్షణాలుగా ఆత్మైక వేద్యమైన ప్రేమ తత్వాన్ని ఆవిష్కరించిన కవిత్వం భావకవిత్వం. షెల్లీ, కీట్స్, వర్డ్స్ వర్త్, కోలరిడ్జ్ వంటి ఇంగ్లీషు కవుల ప్రభావం ద్వారా, ఆ భాషలోని ఇతర పాశ్చాత్య కవుల రచనల అనువాదాల ద్వారా కాల్పనిక భావాలనే కాకుండా దేశీయమైన సమకాలీన సామాజిక సమస్యలు, స్వాతంత్ర్యోద్యమం, సామ్యవాదం హరిజన సమస్య మొదలైన వాటిని కూడా సమసమున్మేషంగా తమ కవిత్వంలో రూపు కట్టించిన భావ కవులు. నవ్యాంధ్ర కవితోద్యమ ప్రారంభకులు రాయప్రోలు సుబ్బారావు గారు. స్త్రీని పూజ్య వస్తువుగా గ్రహించి ఆమెకు సాహిత్య చరిత్రలో ఉన్నతమైన పీఠాన అధిష్ఠింప చేశారు. రమ్యాలోకం మాధురీ దర్శనం అనే ఆయన కృతులు భావ కవిత్వ లక్షణ నిర్దేశకాలు. రమ్యాలోకంలో ప్రేమ, ప్రకృతి, భాష, రసం మొదలైన విషయాలను విపులంగా చర్చించి వైదర్భీరీతి వల్ల రమ్యత ఏర్పడుతుందని తెలియ జెప్పారు. మాధురీ

నను సాంగత్య సుఖ విలాసముల కన్న
దుస్సహ వియోగ భారమే మధురము సఖియ

అని శరీర స్పర్శ లేని ప్రేమ యొక్క మహోన్నత తత్వాన్ని పరిపూర్ణతను చాటిచెప్పారు. వారి జాతీయ యువ హృదయాలను ఉప్పొంగించారు. శ్రీలు పొంగిన జీవ గడ్డయి, పాలు పారిన భాగ్యసీమై వ్రాలిన భరత ఖండపు కీర్తి రాయప్రోలు వారి కవిత్వంలో వేయింతలైంది. లలిత, తృణకంకణం, కష్టకమల, స్నేహలతాదేవి, జడకుచ్చులు, మిశ్రమంజరి, రమ్యాలోకం, మాధురీ దర్శనం, మొదలైన ప్రసిద్ధ కావ్యాలను రచించిన రాయప్రోలు వారు విశ్వనాథ, దేవులపల్లి, నవరాజు, నాయని, నండూరి వేదుల, జాషువా, తుమ్మల, దాశరథి, నారాయణ రెడ్డి మొదలైన ప్రసిద్ధ కవులెందరికో మార్గ దర్శకులైనారు.

రాయప్రోలు సుబ్బారావు గారు ప్రతిపాదించిన వియోగ శృంగారాన్ని దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు విరహ వేదనగా స్వీకరించి వేదనలోని మధురిమను తమ కవిత్వంలో ఆవిష్కరించారు. కృష్ణశాస్త్రి గారి ఊర్వశి, ఆయన భావనా ప్రపంచంలోని ప్రేయసి. రవీంద్రుని ప్రభావంతో వ్రాసిన ఈ కావ్యంలో తన ఊర్వశిని "శ్రీ జగతీపతి కోటి దివ్యరత్న రతనాల వజ్రాల తురాయి నీవు" అంటూ మను మస్త మకుట మాణిక్య రాజ్ఞి అయిన ఆమెను అభివర్ణించారు. దుఃఖమే ఆనందమైన శాస్త్రిగారు "ఏకాంత యువనిశాభ్యంతరమున ఎక్కి ఎక్కి రోదింతు" నంటారు. తెలుగు నాట భావ కవిత్వ ప్రాచుర్యానికి కారణం కృష్ణశాస్త్రి గారే. వీరి కవిత్వంతో ప్రభావితమైన ఎందరో కవులు భావ కవిత్వాన్ని సుప్లావితం చేశారు. భావ కవిత్వానికి ఒక విధంగా కృష్ణశాస్త్రి గారు 'ప్రతీక' అని చెప్పవచ్చు.

ఆంగ్ల విద్యాధిక్యతతో పాటు, ఆంగ్ల వాఙ్మయ ప్రభావం కూడా తోడై ఆంధ్ర భాషా సారస్వతాలలో గొప్ప మార్పు కలిగింది. పాశ్చాత్యుల

## సాహిత్య రంగం

దాస్యం నుండి మాతృ భూమికి విముక్తి కలిగించాలనే ఆశయంతో నడిచిన స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీలు కూడా లెక్కకు మిక్కిలిగా పాల్గొనటం జరిగింది. భావ కవిత్వ యుగం నాటికే ప్రాచీనాంధ్ర కవయిత్రులైన తాళ్ళపాక తిమ్మక్క ద్విపదలో వ్రాసిన సుభద్రా కళ్యాణం, ఆతుకూరి మొల్ల రామాయణం, మోహనాంగి మరీచీ పరిణయం, రంగాజమ్మ మన్నారు దాస విలాసము, ఉషా పరిణయం, ముద్దుపళని రాధికా స్వాంతనం, దార్ల సుందరీమణి భావలింగ శతకము, తరిగొండ వెంగమాంబ ద్విపద రాజయోగ సారము, వెంకటాచల మాహాత్మ్యము వ్రాసి ప్రసిద్ధి చెందారు. అప్పటి వరకు భక్తిని కవితా వస్తువుగా స్వీకరించి తమ ఆత్మసంభూతులను వెల్లడించిన కవయిత్రులు స్వాతంత్ర్యోద్యమాన్ని వస్తువూ తీసుకొని కవిత్వాన్ని వ్రాయడం ప్రారంభించారు. వారి భావ ప్రకటనా పరిధి విశాలమై అపుడు దేశంలో ఉరుకులెత్తి ఉప్పొంగుతున్న స్వాతంత్ర్యోద్యమం, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం గార్ల స్త్రీ విద్యా సంస్కార ప్రబోధ వాఙ్మయం ప్రభావంతో విశిష్టమైన కవిత్వాన్ని వెలువరించారు. పులుగుర్తి లక్ష్మీ నరసమాంబ గారు, నడిపిన సావిత్రి పత్రిక బాలాంత్రపు శేషమ్మ హిందూసుందరి, వెంజమూరి నాగరత్నమ్మ అనసూయ ఆనాటి తెలుగు కవయిత్రుల భావ వైదుష్యకతకు వేదికలైనాయి. స్త్రీలలో విద్య వల్ల ఉన్న ఉత్సాహాన్ని ఉద్దేశిస్తూ శ్రీమతి కోటికలపూడి సీతమ్మ గారు తను అహల్యాబాయి కావ్యంలో

విశద వరతనూ! క విద్యావతి చరిత
సంగ్రహమ్ము గాక చదువుడయ్య - అని వ్రాశారు.

ఆనాటి స్త్రీల నిరక్షరాస్యతను వర్ణిస్తూ శ్రీమతి మేమూరి శారదాంబ గారు.

గొల్లది వల్ల వాడుకిడ గోడల గీతలు సీపి లెక్కలన్
తెల్లము సేయు, చాకలిది తెచ్చిన బట్టలు నైను బట్టలన్
వల్లన సాని త్రాడుసకు బాగుగ నైనను దివ్వు మున్న్ డా
సల్లలితంబుగా చదువ జాలని చిన్నియలెల్ల మధవా.

తమ మాధవ శతకంలో స్త్రీలు ఆ రోజుల్లో చాలి పద్దులు, పాల వాడుకలను ఎట్లా లెక్కలు కట్టేవారో అతి సహజంగా తమ కవిత్వంలో వెల్లడించారు.

1901 సంవత్సరంలో 'అబలా సచ్చరిత్ర రత్నమాల' వ్రాసిన బండారు అచ్చమాంబ గారిని ఆంధ్ర రచయిత్రులలో ప్రముఖంగా పేర్కొన వలసి ఉంటుంది. 1874 సంవత్సరంలో జన్మించిన అచ్చమాంబ బృందావన స్త్రీ సమాజం పేరిట బందరులో మొట్టమొదటి తెలుగు మహిళా సమాజ స్థాపకురాలు. ఆమె తన కావ్యంలో ఆదర్శ భారతీయ మహిళల చరిత్రలను వ్రాసి తన తరంలోని ఎంతోమంది యువతులను కావ్యోపక్రమాలను చేయ మనో సాగసి. కందుకూరి వీరేశలింగం గారు స్థాపించిన వివేకవర్ధని పత్రికలో ధారావాహికంగా ప్రచురించ బడిన 'అబలా సచ్చరిత్ర రత్నమాల' ఎంతోమంది ఆంధ్ర రచయిత్రులకు, కవయిత్రులకు కొత్త బాటలు వేసింది.

భావ కవిత్వ యుగాన్ని తమ కవిత్వంలో అలంకరించిన భవ్య రత్నాలుగా శ్రీమతి వింజమూరి వెంకట రత్నమ్మ, శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, చావలి బంగారమ్మ, శ్రీమతి బసవరాజు రాజ్యలక్ష్మి, శ్రీమతి పట్టికొండ విశాలాక్షమ్మ, శ్రీమతి మదు సుబ్బమ్మ పేర్కొన వచ్చు. ఈ యుగంలో ముఖ్యంగా పేర్కొన దగిన తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, చావలి బంగారమ్మ, శ్రీమతి బసవరాజు రాజ్యలక్ష్మి గార్లను గురించి మాత్రమే ఈ వ్యాసంలో పేర్కొనటం జరిగింది.

1920 నుండి 1935 వరకు స్వాతంత్ర్యోద్యమ ప్రభావంతోనూ, సంఘ సంస్కరణోద్యమ ప్రభావంతోనూ కవిత్వం వ్రాసిన కవయిత్రి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ గారు. వీరు 1908 సంవత్సరంలో ఉండి గ్రామంలో జన్మించారు. తాను స్వయంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని 1930లో జైలుకు వెళ్ళిన విశ్వసుందరమ్మ గారు తమ స్వానుభవాలను నెన్నింటినో ప్రతిబింబిస్తూ 'సత్కారు దొరతనట' 'స్త్రీల చెరసాలలో', 'ఆత్మ గౌరవం' 'లాఠీ రాజ్యరో' మొదలైన పద్యాలను వెలువరించారు. భర్త నరసింహ శర్మ గారితో పాటు బ్రహ్మ సమాజంలోను, వీరేశలింగం గారి వితంతువుల ఆశ్రమంలోను పని చేశారు. చాగల్లు గ్రామంలో ఆనంద నికేతనం అనే ఆశ్రమాన్ని స్థాపించి అస్పృశ్యతా నివారణకు, స్త్రీ జనోద్ధరణకు కృషి చేశారు. వీరు వ్రాసిన ప్రతి గీతంలోను ఒక అవ్యక్తమయిన వేదన లీలగా గోచరిస్తుంది. అప్పటి సామాజిక పరిస్థితులలో తన భర్త పై తనకు గల ప్రేమను స్వేచ్ఛగా వ్యక్తీకరించ గలిగిన కవయిత్రి. ఈమె కవిత్వంలో దేశభక్తి ప్రకృతి ఆరాధన, ప్రణయ గానం, ఆత్మశ్రేయత్వం అనే భావ కవిత్వ లక్షణాన్ని రూపు కడతాయి, తన స్వాతంత్ర్య కృషి అనే గేయంలో

"కులములని పోరాడుకుంటే
కూటికగునా, గుడ్డకగునా
బలముదంతయు పోయి దైన్యము
పాల బడుదుముగా - అంటూ కుల తత్వాన్ని గర్హించారామె. ఈ కవితా కదంబంలోని గేయాలను ఆ కాలంలో యువతులు పరవశ

భావ కవితా చక్రవర్తి అయిన దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి సోదరి శ్రీమతి వింజమూరి వెంకటరత్నమ్మ గారు కూడా ఆత్మాశ్రయ ధోరణిలో ఆనాటి భావకవుల ప్రభావంతో కవిత్వం వ్రాశారు. 1914 సంవత్సరం జూలై నెలలో కాకినాడ నుండి 'అనసూయ' పత్రికను ప్రారంభించి సంపాదకత్వం వహించారు. ఆ పత్రికతో మహోన్నత విలువల్ని ఆనాటి కావ్య ప్రతులను, అనన్య సామాన్యమైన గ్రంథ విమర్శలను ప్రచురించి పత్రికా నిర్వహణలో ఎన్నో నూతన విధానాలను ప్రవేశ పెట్టింది. కవయిత్రి సున్నితమైన, మృదు మధురమైన పదాలతో కవిత్వాన్ని వ్రాశారు.

ఉదయ కాలమందు ధరణియు, అబ్ధియు
కమని కాంతికి ప్రతిఫల మిచ్చునపుడు
ఇల్లు విడిచి కరు సంతోష హృదయు మగుచు
ప్రేమ రాజ్యంబు వెదుకగా వెడలి యుంటి.

వెతకి వెతకి సోలిన కవయిత్రి చివరకు తన యింటినే స్వర్గధామంగా ప్రేమ ధామంగా గుర్తిస్తుంది.

భావ కవిత్వ యుగంలో సంఖ్యాపరంగా చూస్తే కవులకన్న కవయిత్రులు చాలా తక్కువే అని చెప్పవచ్చు. స్త్రీ విద్యావ్యాప్తి అంతగా లేని ఆ రోజుల్లో ఎన్నో తరాల నుండి వంటింటికే మాత్రమే పరిమితమైన వనితలు వారి భావనా పరిధిని విస్తరింప చేసి తమ ఆలోచనలను స్వేచ్ఛగా వెల్లడి చేయ గలగటం విశేషంగా నాటి సమాజంలో అభినందింప

## దాసరికి భరత్ భూషణ్ అవార్డు



తిరుమల, డిసెంబరు 13: దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు అపూర్వ సేవలందించిన ప్రముఖులకు లలిత కళా సాగర్ సాంస్కృతిక సంస్థ ఏటా అందజేసే 'భారత్ భూషణ్' అవార్డు 1993వ సంవత్సరానికి ప్రముఖ చలన చిత్ర దర్శకులు డాక్టర్ శ్రీ దాసరి నారాయణ రావుకు ఇవ్వనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు శ్రీ ఎం.దేవేంద్రరావు తెలిపారు.

ఈ అవార్డుల ప్రదానోత్సవం 1994 జనవరి 23వ తేదీన చిత్తూరులోని టి.టి.డి కళ్యాణ మండపంలో భారీ ఎత్తున జరుగుతుందని ఆయన వివరించారు. చిత్ర రంగానికి సంబంధించి నటీనటులు ప్రముఖ నటి విజయశాంతికి అభినయ సరస్వతి బిరుదు, రాజేంద్ర ప్రసాద్‌కు నటరాజ భూషణ్ బిరుదును, సుమన్‌కు నటరాజ నటరత్న బిరుదును, విజయ చందర్‌కు నవరస నటయోగి బిరుదు, జె.వి.సోమయాజులకు నవరస నట ప్రపక్త బిరుదును, ప్రముఖ నేపథ్య గాయకులు శ్రీ ఎస్.పి.బాలసుబ్రమణ్యంకు విశ్వవిఖ్యాత కళానిధి బిరుదును ప్రదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వివిధ రంగాలకు సంబంధించి వారితో సాహితీ వైద్య సేవలో డాక్టరు కె.వి.కృష్ణకుమారి, డాక్టరు జి.సమరం, జర్నలిజంలో పొత్తూరి వెంకటేశ్వర రావు, ప్రజాసేవకు సంబంధించి శ్రీ మాగుంట సుబ్బిరామి రెడ్డి, డాక్టరు జి.కమాలాంబమ్మ తదితరులతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులకు కూడా అవార్డులు ఇవ్వనున్నట్లు శ్రీ దేవేంద్ర రావు తెలియ జేశారు.